కథావేదిక

# ప్రేమనే కావ్యంలో...

**-వాసుప్రేమ్**

కరీంనగర్ బస్టాండ్‌లో రాహుల్ తన మిత్రుడు సిద్దార్థరాక కొరకు దాదాపు గంట నుండి వెయిట్ చేస్తున్నాడు. ఇక రాడని నిర్ధారించుకున్నాడేమో వెనుదిరిగి రెండడుగులు వేశాడు.

అంతలోనే...

''రాహుల్...'' అన్న పిలుపుకు వెనుదిరిగాడు.

అప్పుడే బస్ దిగిన సిద్దార్థ రాహుల్‌ను సమీపిస్తున్నాడు.

రాహుల్ సిద్దార్థకు ఎదురుగా వెళ్ళాడు. ఒకరినొకరు ఆప్యాయంగా విష్ చేసుకున్నారు.

''చాలా సేపయిందిరా వెయిట్ చేసి... ఇక రావేమో అనుకున్నాను.'' అంటూ రాహుల్ హోండా స్టార్ట్ చేశాడు.

''సారీ..రా... అక్కడ కొంచెం పనుండి లేటయింది'' అంటూ రాహుల్ వెనుక కూర్చున్నాడు. ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు కాబట్టి గతస్మృతులు సిద్దార్థ మదిలో మెదలసాగాయి. ''సిటీ చాలా డెవలప్ అయిందిరా!'' అన్నాడు సిద్దార్థ రోడ్డు కిరువైపుల గమనిస్తూ...

రాహుల్ ఉత్సాహంగా స్పీడ్ పెంచి నవ్వుకుంటూ తలాడించాడు. సిద్దార్థ ఇంటర్ తరువాత పై చదువుల కోసం హైదరాబాద్ వెళ్ళాడు. ఆ మరుసటి సంవత్సరమే మొత్తం కుటుంబం అంతా హైదరాబాద్‌కి షిఫ్ట్ అయ్యింది. ఇంజనీరింగ్ అయిపోయాక అక్కడే ఎం.బి.ఏ.చేసి ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు.

రాహుల్ డిగ్రీలో ఉండగానే అతని నాన్నగారు హార్ట్‌ఎటాక్‌తో చనిపోయాడు. ఆ తరువాత డిగ్రీ పూర్తి చేసి తన నాన్నగారి బిజినెస్ వ్యవహారాలు చూసుకోసాగాడు. సిద్దార్థ రాహుల్ నాన్నగారు పోయినపుడు వచ్చాడు. ఆ తరువాత మళ్ళీ రావడం ఇదే!

రాహుల్ చెల్లెలు రేఖ వివాహం రేపే కావడం వలన సిద్దార్థ రావాల్సివచ్చింది. హోండాను పోర్టికోలో పార్క్ చేసి ఇద్దరూ లోనికి వెళ్తున్నారు.

''హల్లో... అన్నయ్యా... ఇప్పుడా రావడం ఇంకా రెండు రోజులు ముందే రావాల్సింది.'' అంటూ ఎదురుగా వచ్చింది రేఖ. గుమ్మంలో ఉన్న రాహుల్ అమ్మ అన్నపూర్ణమ్మగారు తన కళ్ళద్దాల నుండి ఎవరా? అని చూస్తుంటే...

''అమ్మా... గుర్తుపట్టలేదా? సిద్దన్నయ్య. చిన్నపుడు నీకు ఎంత భయపడేవాడో...'' మళ్ళీ రేఖే అంది.

''అంతా కుశలమేనా బాబు... చాలారోజుల తరువాత వచ్చావు.'' అంటూ పలకరించింది అన్నపూర్ణమ్మగారు. సిద్దార్థ ఆమె పాదాలకు వంగి నమస్కరించాడు.

చుట్టూ పరికించి చూడసాగాడు. పెళ్ళిపనులు హడావిడిగా జరుగుతున్నాయి.

''అరే... అప్పుడే మన రేఖ ముఖంలో పెళ్ళి కళ కన్పిస్తుంది'' నవ్వుతూ అన్నాడు సిద్దార్థ.

''పో... అన్నయ్యా...'' అంటూ సిగ్గుపడుతు లోనికెళ్ళిపోయింది రేఖ. అన్నపూర్ణమ్మ నవ్వుతూ ఆమెను అనుసరించింది.

ఇంతలో ఓ అమ్మాయి అనుకోకుండా సిద్దార్థకు 'డాష్' ఇచ్చి 'సారీ' అంటూ వెళ్ళింది. ఆమె వెనుక అల్లరి చేస్తూ అరడజను చిన్నారులు పరుగులు తీస్తున్నారు అరుగుమీదకు, ఆమెకోసమే అన్నట్టుగా. ఆమె వెళ్తున్న వైపే చూడసాగాడు సిద్దార్థ.

''సిద్దార్థా... మేడపైకి వెళ్దాంరా!'' అన్న పిలుపుకి మళ్ళీ ఈలోకం చేరి, రాహుల్‌ని అనుసరించాడు.

పైకెళ్ళాక రాహుల్ సోఫాలో కూర్చుంటూ, సిద్దార్థకి సిగరెట్ ఆఫర్ చేసి తనూ వెలిగించాడు.

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు.

''సిద్దూ... ఇందాక నీకు ఓ అమ్మాయి డాష్ ఇచ్చిందే చూడు, ఆమె.. ఎలా ఉందిరా?!'' అంటూ అడిగాడు రాహుల్.

''అపరంజి బొమ్మలా, నండూరి ఎంకిలా, బాపు బొమ్మలా... యండమూరి నవలా నాయికలా...'' అంటూ వర్ణించుకుంటూ పోతున్నాడు సిద్దార్థ.

''ఆపేయ్‌రా బాబూ... నీ కవిత్వాన్ని.'' అంటూ రెండు చెవుల్ని మూసుకున్నాడు.

''ఎలా ఉందని నీవే కదరా అడిగావు.''

''అడిగితే... ఒకే... లీవిట్... నీవు వర్ణించినట్టుగానే ఉందంటే నేను ఎంత మాత్రం ఒప్పుకోను. ఇంకా గొప్పగా ఉందనాలేమో! ఆ అమ్మాయి పేరు మేఘన!! మన ఇంటి ఎదురుగానే ఉంటుంది. ఈమధ్యే డిగ్రీ పూర్తి చేసింది. రేఖకి జూనియర్. సబ్జెక్టులో ఏమైనా డౌట్స్ ఉంటే రేఖనడిగి తెలుసుకుంటుంది. ఇప్పుడు అమ్మకు, చెల్లికి దగ్గరయింది.''

''నీక్కూడా దగ్గర కావాలంటావు. లేకపోతే... ఇపుడు ఈ కథంతా చెప్పడం అవసరమా? కొంపదీసి ఆ అమ్మాయితో ఏదయినా...'' అంటూ నవ్వాడు సిద్దార్థ.

''ఎస్... ఐయామ్ ఇన్ లవ్ విత్ హర్. కానీ...''

''కానీ ఏంట్రా.''

''ఇంకా.. నేను ఆమెకు ప్రపోజ్ చేయలేదు.''

''ఈజిట్?!'' ఆశ్చర్యంగా అడిగాడు సిద్దార్థ.

''నా ప్రేమ విషయం తెలియజేసిన తరువాత... ఒక వేళ ఆమె నా ప్రేమను అగ్రీ చేయకుంటే...

''చేయకుంటే...''

సిగరెట్ ఫిల్టర్‌ను యాష్‌ట్రేలో నలిపివేస్తూ ''తట్టుకోలేనురా!'' అన్నాడు రాహుల్ భారంగా నిట్టూర్చుతూ.

సిద్దార్థ అతనివంక చూసి నవ్వాడు. బిగ్గరగా నవ్వాడు. రాహుల్ అయోమయంగా, అర్థం కానట్టు చూసాడు అతనివైపు.

''అరేయ్! నీవేనా ఇలా మాట్లాడుతుంది. ఇంటర్ చదివే రోజుల్లోనే మనం అమ్మాయిల్ని ఎలా వేధించేవాళ్ళం. అయినా వాళ్ళే మనమంటే ఎలా పడిచచ్చేవారో... నీవేకదరా 'కవిత'ను 'ఐ లవ్ యూ' అంటూ ఏడిపించావు. గుర్తుందా? మరి ఆ నీవు నీవుగా లేవేంట్రా!''

''మేఘన అందరిలాంటి అమ్మాయి కాదు. ఆమెను చూసిన తరువాత నాకీ ప్రపంచంలో ఏదీ అంత అందంగా కన్పించడంలేదు. ఆమె నవ్వితే... తెరలు తెరలుగా నవ్వితే...''

అంత బాగా నవ్వుతుందా?'' అంటూ మరో సిగరెట్ వెలిగించాడు సిద్దార్థ.

''జస్ట్ ఏ మినిట్...'' అంటూ వి.సి.పి.లో క్యాసెట్ వేసి, ''ఈ క్యాసెట్ రేఖ ఎంగేజ్‌మెంట్‌లో తీసింది. దీనిలో మేఘన నవ్వుతున్న క్లోజప్ పాటుంది'' అంటూ సోఫాలో కూర్చుని రిమోట్‌తో టీవీ ఆన్ చేశాడు.

ఓ నిమిషం తరువాత–

ఆమె స్క్రీన్‌మీద నవ్వుతూ కన్పించింది. తెరలు తెరలుగా నవ్వుతోంది. ఆమె అలా నవ్వుతుంటే పెదవులు సీతాకోకచిలుక రెక్కల్లా అందంగా విచ్చుకొని ఆమె చిగుళ్ళు సైతం కన్పిస్తున్నాయి. లేత గులాబీ రంగులో...

ఆమెను రాహుల్ ఎంతో గాఢంగా ప్రేమిస్తున్నట్టు అర్థమయింది సిద్దార్థకి, ఆక్షణమే.

''వెల్... ఆ అమ్మాయిని నాకు పరిచయం చేయరా ముందుగా. నేను తిరిగి వెళ్ళేలోగా నీ లవ్‌కి లైన్ క్లియర్ చేస్తాను. అంతవరకు నేను వెళ్ళను గాక వెళ్ళను. సరేనా... ముందుగా ఫ్రెష్ అయి, పెళ్ళి ఏర్పాట్లు చూడాలి పదా...'' అన్నాడు సిద్దార్థ.

రాహుల్ తన ఆప్తమిత్రున్ని సంతోషంగా కౌగిలించుకొని, అతనికి అన్ని ఏర్పాట్లు చేసి పెళ్ళి పనుల్లో నిమగ్నమయ్యాడు.

• • •



మరునాడు ఉదయం శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో రేఖ వివాహం వేదమంత్రాల సాక్షిగా, బాజా భజంత్రీల మధ్య బంధు మిత్రుల సమక్షంలో ఎంతో వైభవంగా జరిగింది.

మగపెళ్ళివారిది జగిత్యాల కావడంతో వారు మరునాడు సాయంత్రం అక్కడే రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

ఈ హడావిడిలో రాహుల్, సిద్దార్థకు మేఘనను పరిచయం చేసే అవకాశమే రాలేదు.

రిసెప్షన్‌లో వేదికను అందంగా అలంకరించారు. వేదికపై ఆసీనులయిన వధూవరులు 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా ఉన్నారు. బంధు మిత్రులందరూ వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

అంతలోనే మేఘన వేదికపైకి వచ్చి రేఖతో ఏదో మాట్లాడి వెళ్తుంది. సిద్దార్థ ఇదే సరైన సమయం అని భావించాడేమో... ఆమెవంక చూస్తూ ప్రక్కనే ఉన్న రాహుల్‌కి సైగ చేశాడు. అది గమనించిన రాహుల్ మేఘనను పిలిచాడు.

''మేఘనా... మీట్ మై ఫ్రెండ్ సిద్దార్థ. సిద్దూ... షీ ఈజ్ మేఘనా మనింటి ఎదురుగానే ఉంటారు.'' అంటూ పరిచయం చేసి రాహుల్ తప్పుకున్నాడు.

సిద్దార్థ, మేఘనలు ఒకరినొకరు విష్ చేసుకున్నారు.

ఇంతలో మేఘనను ఎవరో పిలవగా, ''ఎక్స్‌క్యూజ్‌మీ'' అంటూ వెళ్ళిపోయింది.

అక్కడ వాతావరణం అంతా హడావిడిగా ఉంది.

''అన్నయ్యా...'' అంటూ రాహుల్‌ను పిలిచింది రేఖ. రాహుల్ రేఖను సమీపించాడు.

''అన్నయ్యా! సిద్దన్నయ్య మంచి సింగర్ అని చెప్పుండేవాడివి గుర్తుందా? ఇప్పుడు ఎలాగయినా ఓ పాట పాడించవూ... ప్లీజ్..'' అంటూ పట్టుబట్టింది రేఖ.

''గుడ్ ఐడియా'' అంటూ రాహుల్ సిద్దార్థను పిలిచి ఈ విషయాన్ని చెప్పాడు.

''లేదురా... పాటలు పాడి చాలారోజులయింది. ఈ మధ్య ప్రాక్టీస్ కూడా లేదురా...'' అంటూ రేఖ వైపు చూశాడు. ఆమె పాడమన్నట్టూ, దీనంగా ముఖం పెట్టి చూసింది అతనివైపు. ఇక సిద్దార్థకి పాడటం తప్పలేదు.

''ఎటో వెళ్ళిపోయింది మనసు'' అంటూ పాటనందుకున్నాడు.

చాలా గొప్పగా పాడుతున్నాడు. అందరూ... తన్మయులయి వింటున్నారు. ఆ పాటలో... ఎన్నో తెలియని భావాలు... ఆ రాగంలో గుండె లోతుల్ని స్పృషిస్తున్న మధుర భావాలెన్నో... ఆ గానం... రానున్న వసంతానికి స్వాగత గీతంలా ఉంది.

మేఘన వింటోంది, అతని పాటని! పాట పూర్తి చేశాడు. చప్పట్లు... ఈలలు... వన్స్‌మోర్‌లు... ప్లీజ్‌లు అయినా అవేమీ పట్టించుకోకుండా వేదిక దిగి వచ్చాడు.

అందరూ అభినందనల వర్షం కురిపించారు.

''చాలా బాగా పాడారు రాజేష్‌గారూ...'' వెనుదిరిగి చూశాడు సిద్దార్థ ఎదురుగా మేఘన నవ్వుతూ నిలబడి ఉంది.

''థాంక్స్... కాని నా పేరు రాజేష్ కాదండి! సిద్దార్థ!!''

''మీరిప్పుడు పాడిన సాంగ్‌కి ఒరిజినల్ పాడింది రాజేష్! అంటే మీరు అచ్చు అలాగే పాడారని అర్థం.

సిద్దార్థ ఇక రాహుల్ ప్రేమ విషయంలో రంగంలో దిగడానికి తన మొదటి ప్రయత్నంగా ఇదే సరైన సమయంగా భావించాడు.

''మేఘనగారూ, మీరు చాలా బాగా నవ్వుతారని విన్నాను'' అన్నాడు ఆమెను ఉడికించాలని.

''అని కూసిన ఆ మహానుభావుడెవరో...'' అంది చిరుకోపం నటిస్తూ.

''బహుశ రాహుల్ అని ఉండొచ్చు. ఓసారి నవ్వండి ప్లీజ్...'' అంటూ బ్రతిమిలాడినట్లుగా మొహం మార్చాడు జాలిగా... అతన్నలా చూడగానే ఆమె నిజంగానే నవ్వింది. మనోహరంగా నవ్వింది. నవ్వుతున్నప్పుడు ఆమె చెక్కిలిపై డింపుల్స్ ఏర్పడి అల్లరి చేస్తున్నాయి.

''చూశారా.. వాడన్నది అక్షరాలా నిజం. మీరు నిజంగా చాలా బాగా నవ్వుతారండి...'' అతను ఇంకా ఏదో చెప్పాలనుకునేసరికి ఆమె బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి. నవ్వుకుంటూనే మేడపైకి పరిగెత్తింది.

• • •

పెళ్ళి సందడి ముగిసింది. రాహుల్ సమస్య ఇంకా అలాగే ఉండిపోయింది. సిద్దార్థ తన బాస్‌కి ఫోన్ చేసి, మరో రెండు రోజులు లీవు తీసుకున్నాడు. రాత్రి భోజనాలయిన తరువాత రాహుల్, సిద్దార్థ ఇరువురూ టెర్రస్ పైన కూర్చుని ఉన్నారు.

సిద్దార్థ సిగరెట్ వెలిగిస్తూ... ''డామిట్! అంతగా ప్రేమించినవాడివి ఆమెకు నీ లవ్‌ని ఎక్స్‌ప్రెస్ చేయకుండా నన్ను వేధిస్తున్నావు కదరా'' విసుగ్గా అన్నాడు.

''ఏంట్రా! నే చేసిన పొరపాటు. ఓ ప్రాణస్నేహితుడిగా నీ సాయం కోరానంతే. నీకు చేతనయితే చెయ్యి. అంతే గాని...''

## సర్వర్ యంపి!

ఒక ఫ్యాక్టరీలోని క్యాంటీన్‌లో అతనొక సర్వర్. నెలకు జీతం నాల్గొందల రూపాయలు. చిత్ర మేమిటంటే అతను ఒకప్పుడు పార్లమెంటు మెంబరు! అతను పశ్చిమ బెంగాల్‌లోని అస్గామ్ నియోజకవర్గం నుంచి సిపియం క్యాండెట్‌గా పోటీ చేసి, 1967లో నాల్గవ లోక్‌సభకు యంపి అయ్యాడు. అస్గామ్ నియోజకవర్గం (ప్రస్తుతం దుర్గాపూర్) కాంగ్రెస్‌కు కంచుకోట. ఏ లెఫ్టిస్ట్ నాయకుడూ ఆ నియోజకవర్గంలో పోటీ చెయ్యడానికి సాహసించేవాడు కాదు! భగవాన్‌దాస్ షెడ్యూల్ క్యాస్ట్‌కు చెందినవాడు. అతను తన ప్రత్యర్థి కాంగ్రెస్‌తో పోటీ చేసి 8858 ఓట్ల మెజారిటీతో గెల్చాడు! తర్వాత ఎలక్షన్లలో సిపియమ్ అతనికి టిక్కెట్టు ఇవ్వలేదు. అంతేకాక అతణ్ణి తమ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. చదువులేక, ఏపనిలోనూ ప్రవేశం లేక భగవాన్‌దాస్ నిరుద్యోగంలో కూరుకుపోయాడు. చివరికి ఒక కాంగ్రెస్ ఆసామి ఫ్యాక్టరీలోని క్యాంటిన్ నడుపుతూ, భగవాన్‌దాస్‌కు సప్లయర్ ఉద్యోగం ఇచ్చాడు. క్యాంటీన్‌లో అందరూ అతణ్ణి 'సర్వర్ యంపి' అని ముద్దు ముద్దుగా పిలుస్తారు.

## 100 పాములతో వారం రోజులు!

థాయ్‌లోని ఒక వ్యవసాయదారుని నామధేయం బూన్ రుమాంగో బువాచన్. సాహసకార్యాలు చెయ్యడం మహాసరదా! విషంగల 100 పాములు, 30 పెద్ద తేళ్ళు, 3 సెంటిపెడెస్‌లతో కలిసి ఏకంగా ఓ వారం రోజులపాటు గాజు గోడలతో నిర్మించబడిన ఓ గదిలో ఖుషీగా ఉన్నాడు. తాను ఆ విషపు పురుగులతో మాట్లాడతానని కూడా బువాచన్ అన్నాడు.

- కొడిమెల

''ఐయామ్ సారీ రాహుల్. ఏదో ఆవేశంలో అన్నాను. అయినా ఇంకెన్ని రోజులు... నీ మౌనప్రేమకు బాషను నేర్పి, నీ ప్రేయసిని సొంతం చేసుకో... మధ్యలో ఎవడో ఓ అనామకుడు ఆమె మెళ్ళో పసుపుతాడు కడితే, నీవు ఉరితాడు వెదుక్కోవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నానంతే...'' చాలా కూల్‌గా అన్నాడు సిద్ధార్థ.

''సిద్ధూ! నేను ప్రేమిస్తున్నానని ప్రపోజ్ చేశాక, ఆమె నన్ను తిరస్కరిస్తే ఇంకా పిచ్చివాడినవుతాను.''

''ఈమాట ఎన్నిసార్లు అంటావు?''

''వందసార్లు... లక్షసార్లు... నో, జీవితాంతం ఇలాగే అంటాను.''

''నీవిలాగే అంటూ ఉంటే... రేపు ఆ అమ్మాయి ఎవరినయినా వివాహం చేసుకుంటే?-''

''ఆమె ఎక్కడున్నా, ఎవరిని చేసుకున్నా- సుఖంగా, సంతోషంగా ఉండాలి. ఎప్పటికీ ఆమె నవ్వుతూ, తుళ్ళుతూ ఉండాలనే కోటి దేవుళ్ళను కోరుకుంటాను.''

సిద్ధార్థకి రాహుల్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడంలేదు.

''రాహుల్... ఏంట్రా నీవు రోజు రోజుకు ఇంకా పిచ్చివాడిలా తయారవుతున్నావు. రేపు ఉదయం నేనే ఆమెతో ఈ విషయం మాట్లాడి అసలు విషయం తేల్చుకుంటాను. సరేనా... గుడ్‌నైట్'' అంటూ సిద్ధార్థ ముసుగుతన్నాడు.

రాహుల్‌కి ఎప్పటికోగాని నిద్రపట్టలేదు.

• • •

సిద్ధార్థ ఉదయాన్నే లేచి కాఫీ సిప్ చేస్తూ, పేపర్ చదువుతున్నాడు. రాహుల్ ఇంకా పడుకునే ఉన్నాడు.

ఫోన్ రింగవుతోంది... హాల్లో ఎవరూ లేరని గ్రహించి, సిద్ధార్థ రిసీవర్ ఎత్తి ''హలో...'' అన్నాడు.

''హలో... సిద్ధార్థగారూ... మేఘన హియర్.''

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.

''గుడ్ మార్నింగ్.. ఉదయాన్నే ఫోన్ చేశారేంటి? ఎనీ మేటర్?!''

''ఎస్... మీతో మాట్లాడాలి.''

''చెప్పండి.''

''ఫోన్‌లో కాదు. మీ ఇద్దరితో మాట్లాడాలి. అర్థం కాలేదా! రాహుల్‌తో కూడా!! మీరిద్దరూ సాయంత్రం సరిగ్గా ఆరింటికి లోయర్ మానేర్ డ్యామ్ దగ్గరి ఉజ్వల పార్క్‌కి రండి.''

ఫోన్ పెట్టేసిన శబ్దం అవతలి నుండి. క్షణం సేపు సిద్ధార్థకి ఏమీ అర్థంకాలేదు. రాహులని తట్టిలేపి విషయం చెప్పాడు. ఇరువురూ సాయంత్రం కొరకు నిరీక్షిస్తూ, టెర్రస్‌పైన అటూ, ఇటూ పచార్లు చేస్తున్నారు.

సాయంత్రం అయింది. కాని ఆరు కావడానికి ఇంకా అరగంట అవసరమై ఉంది. రాహుల్ బయటకు వచ్చి హోండా స్టార్ట్ చేశాడు. సిద్ధార్థ ఆత్రంగా షూ లేస్ కట్టుకోకుండానే వచ్చి రాహుల్ వెనుగ్గా కూర్చున్నాడు. పది నిమిషాలలో మానేర్‌డ్యామ్ సమీపానగల ఉజ్వల పార్క్ చేరుకున్నారు. రాహుల్ హోండాను ఓ చెట్టుక్రింద పార్క్‌చేసి టైం చూశాడు. ఐదు గంటల నలభై నిమిషాలు. ఇంకా ఇరవై నిమిషాల వెయిటింగ్.

ఇద్దరూ పార్క్‌లోకి వచ్చి తివాచీలా పరిచి ఉన్న మెత్తని పచ్చికపై కూర్చున్నారు. నిరీక్షణలో భాగంగా సిగరెట్లు వెలిగించారు. సిద్ధార్థ తన షూలేస్ కట్టుకుంటున్నాడు.

రాహుల్ ఏపుగా పెరిగిన గడ్డిపరకను తెంపసాగాడు. అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. పిల్లతెమ్మెరలు చల్లగా వీస్తున్నవి. ఓ పది నిమిషాలు ఇరువురి మధ్య నిశ్శబ్దం.

''ఇలా అకస్మాత్తుగా ఫోన్ చేసి మేఘన ఇద్దర్నీ ఎందుకు రమ్మందో నీవేమైనా ఊహించగలవా.'' కేవలం నిశ్శబ్దానికి భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతోనే అన్నాడు రాహుల్.

''ఉదయం నుండి ఆ ప్రశ్న నీవెన్నిసార్లు అడిగావో, అన్నిసార్లు 'ఏమో' అన్నాను. మళ్ళీ...'' అంటూ చిరాగ్గా చూశాడు సిద్ధార్థ.

రాహుల్ సిగరెట్ ఆఖరి పఫ్‌ను గాఢంగా పీల్చి ఫిల్టర్‌ను దూరంగా విసిరేస్తూ, పొగను గాల్లోకి వదిలి, వాచీ వంక చూశాడు.

ఆరు కావడానికి ఇంకా రెండు నిమిషాలుంది. ఆ రెండు నిమిషాల తరువాత ఆమె వచ్చి, ఏం చెబుతుందోనని ఆలోచిస్తున్నాడు.

సరిగ్గా ఆరయింది...

తెల్లని మారుతీ కారు వచ్చి ఆగింది. దూరం నుండే చూస్తున్నారు. అందులోంచి అతిలోక సుందరిలా దిగింది మేఘన.

అస్తమిస్తున్న భానుడి కిరణాల తాకిడికి ఆమె ముక్కుపుడక తళుక్కున మెరిసిందోసారి. ఎల్లోకలర్ ప్లేన్ సారీ, మ్యాచింగ్ బ్లౌజ్ వేసుకుని ఉంది. వీరివైపే వస్తుంది. దగ్గరవుతున్న ఆమె పాదాల మువ్వల సవ్వడి ఇరువురి హృదయాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

''హలో.. బోత్ ఆఫ్ యూ'' అంటూ విష్ చేసింది.

''రండి... కూర్చోండి.'' ఇరువురు ఒకేసారి అన్నారు అప్రయత్నంగా.


''ఉదయం నుండి టెన్షన్‌గా ఫీలవుతున్నట్టున్నారే.'' అంది వారికి ఎదురుగా కూర్చుంటూ.

ఆమెకు తెలిసిపోయిందేమోనని ఇద్దరూ అలాంటిదేం లేదన్నట్టుగా నటించసాగారు.

''మేఘనగారూ, ఏదో మాట్లాడాలని...'' సిద్ధార్థే గుర్తుచేశాడు.

''ఆ విషయానికే వస్తున్నా...'' అంటూ ఆమె ముఖంలో ఒక్కసారిగా నవ్వు మాయమై గంభీరత చోటు చేసుకుంది. వారికి అర్థంకాని ఫజిల్‌లా కన్పిస్తుందామె!

''రాహుల్... నన్ను లవ్ చేస్తున్నావు కదూ!?'' ఊహించని ప్రశ్న... ఊహించని విధంగా...



రాహుల్‌కి ఏం మాట్లాడాలో తోచక సతమతమవుతు న్నాడు. తను ప్రేమించిన అమ్మాయే అనుకోకుండా అలా డైరెక్ట్‌గా అడిగేసరికి అతనికెలా రియాక్ట్ కావాలో తెలియడంలేదు.

''బట్... ఐ యామ్ ఇన్ లవ్ విత్ సిద్దార్థ'' అంటూ సిద్దార్థ వంక చూసింది. ఓరగా.

ఈసారి ఆశ్చర్యపోవడం సిద్దార్థ వంతయింది.

''ఎస్... సిద్దార్థ ఐ లవ్ యూ!'' అంటూ అరిచింది.

రాహుల్ హృదయం వేయి విస్ఫోటనాలుగా బద్దల యింది. తను ఏర్పర్చుకున్న కళల సౌధం కుప్పకూ లింది ఒక్కసారిగా.

ఏదో అగాధంలోకి కూరుకుపోతున్న భావన. సిద్దార్థ పరిస్థితి అంతా అయోమయంగా ఉంది. వారిరువురి మస్తిష్కపు పొరల్లో... బ్లాస్టింగ్‌లు. ఆహ్లాదకరమైన వాతా వరణం సైతం స్థంభించిపోయింది.

''నిజం సిద్దార్థగారూ, ఆరోజు రేఖ రిసెప్షన్‌లో మీ పరి చయాన్ని గొప్ప అనుభూతిగా భావించాను. ఆరోజు మీరు పాడిన పాట, మాట్లాడిన తీరు నా మనసుల్లో అలజడి రేపింది.

మీలో ఏదో తెలియని ప్రత్యేకత ఉందని తొలి పరిచ యంలోనే గుర్తించాను. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటారే... బహుశ ఇదేనేమో! నా కలల రాకుమారుడు మీరేననిపిం చింది. ఈవారం రోజులుగా ప్రతిక్షణం మిమ్మల్నే తలు చుకుంటూ ఊహల్లోనే గడిపాను. మీరు ఈరోజు వెళ్తున్నా రని ఆంటీ చెప్పింది. వెంటనే... మీతో ఐ లవ్ యూ... అని చెప్పాలని, నిన్న రాత్రి మేడపైకి వచ్చాను. కానీ అనుకోకుండా మీ మాటలు విన్న నాకు ఆక్షణం ఏం చేయాలో తోచక నా గదిలోకి వచ్చి పిచ్చిగా రోదిం చాను.'' రాహుల్‌వైపు చూసింది.

''రాహుల్... నన్నంతగా లవ్ చేస్తున్నావా? కానీ.. నేను..'' అంటూ మధ్యలోనే ఆగిపోయింది.

రాహుల్‌ను చూస్తుంటే... ఆమెకు గొంతు పెగలడం లేదు. ఆమె కన్నుల్లోంచి నీరు ఊరిందేమో... చెక్కిల మీదుగా ప్రవహించి పెదాలపై నుండి నాలుకను తాక గానే ఉప్పుగా అన్పించి కాబోలు పైటతో కన్నీళ్ళను అదిమి తుడుస్తోంది... సుతారంగా.

''నా పెళ్ళి ఈరోజే నిశ్చయం అయింది. ముఖ్యంగా ఈ విషయం చెప్పడానికే మిమ్మల్ని పిలిచాను.''

ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో ప్రకృతి భీభ త్సంగా తయారయింది. ఇరువురూ ఆశ్చర్యంగా చూశారు ఆమెవైపే... ఏమీ అర్థం కానట్టు- నవ్వలేక నవ్వినట్టుగా కన్పించిందామె. ఆ నవ్వులోని అందాలేమై నట్టు... వెదికినా కన్పించడంలేదు.

''ఆశ్చర్యంగా ఉంది కదూ! నిజంగా నిజం. వరుడు అమెరికాలో కంప్యూటర్ ఇంజనీరు. అందంగా ఉంటా డని, లక్షలు సంపాదిస్తాడని విన్నాను.''

చిన్నగా వర్షం మొదలయింది. సిద్దార్థ రాహుల్ వంక చూసి ఆమెతో ఏదో మాట్లాడబోతుంటే... అతన్ని వారించి. ''నాకు తెలుసు మీరు చెప్పాలనుకుంటుంది. కానీ ఈ పరిస్థితులలో మీలో ఎవరిని చేసుకోనూ...

''నన్ను ప్రేమించిన వాడిని చేసుకొని, నా ప్రేమను సమాధి చేయనా... నేను ప్రేమించిన వాడిని చేసుకొని, మీ స్నేహాన్ని అంతమొందించనా...''

మధ్యలో వచ్చిన దాన్ని, నన్ను మధ్యలోనే... మరిచి పోండి.'' వర్షం ఉధృతమయింది ఒక్కసారిగా. తడిసిపో తున్నారు ముద్దగా...

''మీరు ఒకరినొకరు త్యాగం చేసుకోవడానికి సిద్దమే కావచ్చు. కాని ఈ ప్రేమనే కావ్యంలో... త్యాగమనే పేజీని మరిచిపోండి! త్యాగాల పేరిట మనసులతో జూద మాడొద్దు. ప్లీజ్... మీరిద్దరూ మంచివారేనని నా నమ్మకం. మీలో ఎవరయినా ఒకరు మంచివారు కాకుండా ఉంటే ఈ సమస్యకు పరిష్కారం సులువ య్యేది. నేనేం మాట్లాడుతున్నానో మీకర్థం కావడంలేదని నాకు తెలుసు. కాని నిన్నటి రాత్రి నాపరిస్థితి కూడా ఇదే...'' అంటూ ఇరువురి వైపు చూసింది.

అంతటి వర్షంలోనూ వారి ముఖాలలోని ఆందోళనను స్పష్టంగా గమనించింది.

''నా చిన్నతనంలోనే అమ్మపోయింది. నాకు ఊహ తెలిసినప్పటి నుండి మా డాడీయే అన్నీ... 'అమ్మ, నాన్న' తనే అయి నన్ను ఇంతదాన్ని చేశాడు. నిన్నరాత్రి అతనితో కూడా ఈ విషయం మాట్లాడాను. హి ఈజ్ నాట్ ఓన్లీ మై డాడ్, హి ఈజ్ మై బెస్ట్‌ఫ్రెండ్, ఫిలాసఫర్ అండ్ గైడ్ ఆల్సో... అతని కోరిక మేరకే ఈ పెళ్ళికి ఒప్పుకోవాల్సి వచ్చింది. నేను పెళ్ళి చేసుకున్నా... ఐ లవ్ ఓన్లీ సిద్దార్థ ఎవర్ అండ్ ఎవర్. బట్... మరిచిపోవ డానికి ప్రయత్నిస్తాను. ఎందుకంటే... నేనూ ఓ సగటు 'భారత స్త్రీ'ని కదా!''

''రాహుల్, నీ ప్రేమ ముందు నిలువలేకపోతున్నాను. నీవు గొప్ప ప్రేమికుడివి. ఉన్నతంగా కన్పిస్తున్నావు. అందనంత ఎత్తులో. ఎంతటి ఉన్నతుడివో చెప్పాలంటే అక్షరాలను సైతం ఏరుకుందామన్నా దొరకనంతగా...

వెల్... నీకు కావలిసింది నా సుఖం! నీ కోసం జీవి తంలో ప్రతిక్షణం హాయిగా ఉండడానికే ప్రయత్ని స్తాను. ఇంతటి విషమ స్థితిలో సైతం నాకు ఓదార్పు కేవలం నీ ప్రేమే.''

వర్షం తగ్గిపోయింది.

''మా నాన్నగారు కుదిర్చిన పెళ్ళికే ఒప్పుకున్నాను. రేపే నా అమెరికా ప్రయాణం! బహుశ మళ్ళీ కలిసే అవ కాశం ఇక రాకపోవచ్చునేమో.'' అని అంటూనే.

ఎగదన్నుకొస్తున్న బాధని హృదయాంతరాలలోనే దాచుకొని, పొంగి వస్తున్న కన్నీళ్ళను కొంగుతో అద్దుకుంటూ, వెళ్ళిపోయింది... కారు వద్దకు.

ఇద్దరూ తేరుకొని చూసేలోగా... ఆ తెల్లని మారుతి కారు బురదను చిమ్ముకుంటూ వెళ్తోంది వేగంగా.

★

## సౌందర్య కోరిక

ఓ షూటింగ్‌స్పాట్‌లో కలిసిన నలుగురు నిర్మాతల మధ్య 'నిర్మాతల హీరోయిన్ అంటూ చెప్పుకోదగిన వాళ్ళెవరు?' అన్న చర్చ వచ్చింది. వెంటనే ఆ నలుగురు నిర్మాతలూ ముక్త కంఠంతో చెప్పిన పేరు 'సౌందర్య'. ఆ నలుగురు నిర్మా తలు సౌందర్య గొప్పతనాన్ని పొగడసాగారు. ప్రస్తుతం ఆ అమ్మాయే తెలుగులో నంబర్‌వన్ హీరోయిన్ అయినప్పటికీ ఏమాత్రం గర్వంలేదు. ఎక్స్‌పోజింగ్ విష యంలో తప్ప మరే విషయంలోనూ పేచీ పెట్టదు. తను చిన్ననటిగా ఉన్నప్పటి నుండి నంబర్‌వన్ హీరో యిన్ స్టేజీకి ఎదిగినా 'ప్రశాంత్ కుటీర్'లోనే ఉంటుంది తప్ప, ఫైవ్‌స్టార్ హోటల్స్ అడగదు. పైగా నిర్మాత ఇబ్బందుల్లో ఉన్నాడని తెలిస్తే రెమ్యూనరేషన్ కోసం పట్టుబట్టదు కూడా! ఆమధ్య మోహన్‌బాబు 'రాయుడు' సినిమాలో ఆమెకు రెమ్యూనరేషన్ ఇవ్వ లేక ఇబ్బందిపడుతుంటే 'ఫర్వాలేదని తర్వాతయినా ఉంటేనే ఇవ్వండని' తనే అన్నదట. ఇలా ఆ నిర్మా తలు సౌందర్యను పొగుడుతుంటే, పక్కనే ఉన్న ప్రముఖ దర్శకుడు అన్నాడు- ''ఆ అమ్మాయి చాలా మంచిది. తనకి సినిమా ఇండస్ట్రీ మీద విసుగొచ్చే సింది. పెళ్ళి చేసుకోవాలని కోరిక. కాని ఆ అమ్మ, అన్నలు తనకి పెళ్ళి చేసేలా లేరు.'' పాపం సౌందర్య!

- జె.వి. బాబు

